

జగద్గిరిగుట్టలో హైడ్రా కమిషనర్ రంగనాథ్..

10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం 19 జనవరి 2025 పేజీలు 8

## ఆలయ భూముల కబ్జాలపై....

# హైడ్రా నజర్

### గోవిందరాజుల స్వామి గుండం (కొలను) గోవిందా..!

- ఆలయ పూజారి నరహరి కన్నీటి వ్యధ వీడియోతో హైడ్రా కమిషనర్‌కి ఫిర్యాదు..
- స్పందించిన 'హైడ్రా' కమిషనర్ శనివారం జగద్గిరిగుట్ట ఆలయన్ని సందర్శించి పరిశీలన..
- కుల సంఘాల పేరుతో కబ్జాలు..! ప్లాట్‌ల విక్రయాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సీరియస్..

- జగద్గిరిగుట్ట వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏ.వీ.రంగనాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు..
- అనంతరం ఆలయ భూములను హైడ్రా కమిషనర్ ఏ.వీ.రంగనాథ్ పరిశీలించారు..
- ఫిర్యాదులపై బుధవారం బుద్ధ భవన్‌లోని హైడ్రా కార్యాలయంలో విచారణ..
- 2024 జూలై తర్వాత జరిగిన కబ్జాలపై  చర్యాలు ఉంటాయని హెచ్చరించిన హైడ్రా కమిషనర్..
- సంభందిత కబ్జాలపై స్థానిక అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామన్న రంగనాథ్..
- ఆలయ భూముల కబ్జాతో పాటు పరికి చెరువు కబ్జాలను పరిశీలించారు..
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ జగద్గిరిగుట్ట కబ్జాలు పరిశీలించడంపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 18: భూ కబ్జాదారులు దేవుని మాన్యాలు, ఆలయ గుండాన్ని కూడా వదలడం లేదు.. రెవెన్యూ అధికార యంత్రాంగం విధుల్లో ఎందుకు ఉంటున్నారో అర్థంకాని పరిస్థితి.. కబ్జాల వెనుక నేతలు ఉన్నారని తెలిసిన రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతున్నారే కానీ..! చర్యలు తీసుకోవడం లేదు.. మరోవైపు లంచాలకు అలవాటు పడిన సంబంధిత అధికార యంత్రాంగం..! వందల కోట్లు విలువైన ప్రభుత్వ భూములను అప్పనంగా కట్టబెట్టేందుకే చూస్తున్నారు.. చివరికి జగద్గిరిగుట్టలో కొలువైన "శ్రీ గోవిందరాజుల స్వామి గుండం" (కొలను)ను కూడా కబ్జాదారులు వదలడం లేదు.. దిక్కుతోచని స్థితిలో ఆలయ పూజారి కన్నీటి వ్యధతో "హైడ్రా" కమిషనర్‌కి వీడియోను అందజేయడంతో..! శనివారం జగద్గిరిగుట్ట కబ్జాలను హైడ్రా కమిషనర్ ఏ.వీ.రంగనాథ్ ఐపీఎస్ సందర్శించి పరిశీలించారు.. పరికి చెరువు ఆక్రమణలను కూడా స్థానికులు హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు..





-2లో

స్థానికులతో ఆలయ భూములు పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్..

## కమిషనర్ ఆదేశాలు.. చైన్‌మెన్‌ల చర్యలు..

### టౌన్‌ప్లానింగ్ అధికారి వద్దన్నా వినకుండా.. కమిషనర్ ఒత్తిడితో కూల్చివేతలు..

- బౌరంపేట్ సతీష్ సొసైటీలో..ఓ అధికార పార్టీ నేత ఒత్తిడితో.. కూల్చివేత వివాదాస్పదం..
- 1980లో కొనుక్కున్న తమ ప్లాట్‌పై మున్సిపల్ అధికారుల పెత్తనం ఏంటని బాధితుల ఆవేదన..
- కమిషనర్, టిపిఎస్ వెంట లేకుండానే..! ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల(చైన్‌మెన్‌లు)తో కూల్చివేత..



బౌరంపేట్ సతీష్ సొసైటీలో మున్సిపల్ కూల్చివేతలు..

- దుండిగల్ మున్సిపాలిటీలో కమిషనర్, టిపిఎస్ నియంతృత్వ ధోరణితో విధుల నిర్వహణ..?
- అధికారులకి మున్సిపల్ చట్టాలపై అవగాహన లేదా అంటూ బాధితుల ఆగ్రహం..
- బౌరంపేట్ సర్వే నెంబర్ 259 సతీష్ సొసైటీలో స్వంత ప్లాట్‌లకి బాధితుల కాంపౌండ్ నిర్మాణం..
- మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ  ఆదేశాలతో సిబ్బంది శనివారం కూల్చివేతలు..

-3 లో

## దుండిగల్ మండలంలో.. ప్రభుత్వ భూముల దోపిడి..

### చర్యలు చేపట్టాలని ఆకుల సతీష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా.. దరఖాస్తుని కార్యాలంలోని డోర్‌కి కట్టి నిరసన తెలిపారు..

- దుండిగల్ తహశీల్దార్‌ను తక్షణమే బదిలీ చేయాలని నిరసన కారుల డిమాండ్..
- సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమి 20 గుంటల స్థలం కబ్జాపై తహశీల్దార్ తప్పుడు రిపోర్ట్..?
- కబ్జా బాద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ ధర్నా..
- బీఆర్‌ఎస్ నేతలకి, కబ్జాదారులకి కొమ్ముకాస్తున్న తహశీల్దార్‌పై చర్యలకి సతీష్ డిమాండ్..
- మండలం లోని పలు ప్రభుత్వ సర్వే నెంబర్‌ల ఆక్రమణలపై విచారణ జరిపించాలని డిమాండ్..



కార్యాలయం డోర్‌కి దరఖాస్తు కట్టి నిరసన తెలియజేస్తున్న సతీష్, జైశంకర్..

-4 లో

# ఆలయ భూముల కబ్జాలపై.. హైడ్రా నజర్..



## ఆలయ భూముల కబ్జాలపై..! హైడ్రా కార్యాలయంలో సమావేశం..

శనివారం జగద్గిరిగుట్టకు చేరుకున్న సందర్భంగా వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఏవీ రంగనాథ్‌కి స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు.. వచ్చే బుధవారం జగద్గిరిగుట్ట ఆలయ భూములతో పాటు పరికి చెరువు కబ్జాలపై స్థానికులతో హైడ్రా కార్యాలయంలో సమావేశం ఏర్పాటించేస్తున్నట్లు కమిషనర్ ఏ.వీ.రంగనాథ్ స్పష్టతను ఇచ్చారు.. పూర్తి ఆధారాలతో హైడ్రా కార్యాలయానికి వచ్చి పత్రాలు అందజేయాలని సూచించారు.. పరికి చెరువు పరిరక్షణ కమిటీని నియమించి.. చెరువును కబ్జాకు గురికాకుండా కాపాడాలని.. అధికారులకు సహకరించాలని సూచించారు.. స్థానికులు ఒక కమిటీగా ఏర్పడి దేవాలయ భూముల పరిరక్షణకు నడుం బిగించాలని కోరారు.. ఈ రెండు కమిటీల వాట్సాప్ గ్రూప్‌లలో తనను యాడ్ చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని షేర్ చేయాలని సూచించారు.. హైడ్రా కమిషనర్ కబ్జాలను పరిశీలించడంపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. హైడ్రా రాకతో కబ్జాల ఆగుతున్నాయని త్వరలోనే మా దేవుడు

భూములకు కూడా కబ్జాల విముక్తి కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కి స్థానికులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.. కబ్జాల నియంత్రణకు హైడ్రాతో కలసి పని చేస్తామని హర్షం వ్యక్తం చేశారు.. కమిషనర్ రంగనాథ్ వెంట రెవెన్యూ, ఇరిగేషన్, దేవాయదాయ శాఖల అధికారులతో పాటు స్థానిక పోలీసులు క్షేత్రస్థాయి పర్యటనలో పాల్గొన్నారు.






- మొదటి పేజి తరువాయి

జగద్గిరిగుట్ట ఆలయ భూముల కబ్జాలను హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ ఐపీఎస్ శనివారం సందర్శించి పరిశీలించారు.. స్థానికుల ఫిర్యాదులపై బుధవారం హైడ్రా కార్యాలయంలో విచారించనున్నట్లు తెలిపారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట పైన ఆలయ భూముల ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.. గోవిందరాజుల స్వామి ఆలయానికి సంబంధించిన గుండం(కొలను) కబ్జా అవుతున్నట్టు పూజారి నరహరి కన్నీటి వ్యథతో వీడియోను చూసి జగద్గిరిగుట్టకి వచ్చామని రంగనాథ్ తెలిపారు..
జగద్గిరిగుట్ట ఆలయ సముదాయాన్ని, ఆలయ భూములను కమిషనర్ పరిశీలించారు.. కుల సంఘాల పేరిట ఆలయాల భూముల కబ్జాలకు చేసి స్వంతానికి వాడుకోవడాన్ని కమిషనర్ తీవ్రంగా పరిగణించారు.. కులసంఘాల పేరిట కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్ముకోవడాన్ని హైడ్రా కమిషనర్ సీరియస్‌గా తీసుకున్నారు.. అదేవిధంగా సమీపంలో వున్న మహదేవ్ పురం పరికి చెరువు కబ్జాలను కూడ స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు.. 2024 జూలైలో హైడ్రా ఏర్పాటైందని, అంతకు ముందు నిర్మించిన నివాసాల జోలికి హైడ్రా వెళ్ళదని హైడ్రా కమిషనర్ స్పష్టం వేశారు.. 2024 జూలై తర్వాత జరిగిన కబ్జాలపై మాత్రం చర్యాలుంటాయని హెచ్చరించారు..
గూగుల్ మ్యాప్స్ పరిశీలించి 2024 జూలై తర్వాత వచ్చే కబ్జాలను గుర్తిస్తామని వెల్లడించారు.. కబ్జాదారులకు నోటీసులు ఇచ్చిన 15 రోజుల్లో హైడ్రా పోలీసులు పని ప్రారంభిస్తారు.. కబ్జాదారులపై నాన్ బెయిలబుల్ కేసులు పెడతామని హెచ్చరించారు.. స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని అన్నారు..

# స్థానిక సంస్థ ఎన్నికల్లో ఒంటరిగానే బీజేపీ పోటీ.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని..



హైకమాండ్ డెసిషనే ఫైనల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్‌పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్ కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్‌లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

- బౌరంపేట్ సతీష్ సొసైటీలో..ఓ అధికార పార్టీ నేత ఒత్తిడితో.. కూల్చివేత వివాదాస్పదం..
- 1980లో కొనుక్కున్న తమ ప్లాట్‌పై మున్సిపల్ అధికారుల పెత్తనం ఏంటని బాధితుల ఆవేదన..
- కమిషనర్, టిపిఎస్ వెంట లేకుండానే..! ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల(చైన్‌మెన్‌లు)తో కూల్చివేత..

- దుండిగల్ మున్సిపాలిటీలో కమిషనర్, టిపిఎస్ నియంతృత్వ ధోరణితో విధుల నిర్వహణ..?
- అధికారులకి మున్సిపల్ చట్టాలపై అవగాహన లేదా అంటూ బాధితుల ఆగ్రహం..
- బౌరంపేట్ సర్వే నెంబర్ 259 సతీష్ సొసైటీలో స్వంత ప్లాట్‌లకి బాధితుల కాంపౌండ్ నిర్మాణం..
- మున్సిపల్ కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ ఆదేశాలతో సిబ్బంది శనివారం కూల్చివేతలు..


బౌరంపేట్ సతీష్ సొసైటీలో మున్సిపల్ కూల్చివేతలు..

# కమిషనర్ ఆదేశాలు.. చైన్‌మెన్‌ల చర్యలు..

## టౌన్‌ప్లానింగ్ అధికారి వద్దన్నా వినకుండా.. కమిషనర్ ఒత్తిడితో కూల్చివేతలు..



## అధికారులే నష్టాన్ని భరించాలి.. మళ్ళీ కాంపౌండ్ నిర్మాణం చేపట్టాలి: బాధితులు..

మున్సిపల్ పరిధిలో వందలా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని.. అనుమతులకి నిర్మాణాలకి సంబంధం లేకుండా, అదనపు అంతస్తులు, సెట్‌బ్యాకులు ఆక్రమించి ప్రమాదకర నిర్మాణాలు చేపడుతూ నిబంధనలకు తిలోదకాలు.. దుండిగల్ మున్సిపాలిటీ పరధిలోని మల్లంపేట, దుండిగల్, బౌరంపేట, దూలపల్లి, బహదూర్ పల్లి గగిల్లాపూర్‌లో వందల కొద్ది అనుమతి లేని అక్రమ భవన నిర్మాణాలు కోకొల్లు ఉన్నాయని..! అలాంటివి వదిలేసి తమ ప్లాట్ హద్దులుగా ఉన్న కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని కూల్చివేయడం బాద్యాతా రహితంగా ఆరోపించారు.. దుండిగల్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యత వహించి వెంటనే కూల్చిన స్థలంలో మళ్ళీ కాంపౌండ్ వాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు..లేదా నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.. చట్టాలు అమలు చేయవల్సిన అధికారులే చట్ట విరుద్ధంగా వ్యవహరించడంపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరారు

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 18:** దుండిగల్ మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారులకి సిబ్బందికి మునిసిపల్ చట్టాలు తెలియవా..? తమ స్వంత ప్లాట్‌లకి హద్దులు నిర్మించుకుంటే ఏ ప్రకారం కూల్చివేస్తారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు.. దుండిగల్ మున్సిపల్ పరిధి బౌరంపేట్ సర్వే నెంబర్ 259 సతీష్ సొసైటీ ఉన్న భూమిలో సొంత ప్లాట్ కబ్జాకు గురికాకుండా జాగ్రత్తలో భాగంగా.. హద్దులు ఫిక్స్ చేసుకునే క్రమంలో.. తమ ప్లాట్‌లకు నిర్మించుకున్న కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి, అవగాహన రాహిత్యంతో కూల్చివేయడం వివాదాస్పదంగా మారింది.. ఈ వ్యవహారంలో బాధితులు తీవ్రంగా స్పందించారు.. తెలంగాణ మున్సిపల్ ఆక్ట్ ప్రకారం సొంత ప్లాట్‌లకి హద్దులు ఏర్పాటు చేసుకోవడానికి ఎలాంటి అనుమతులు అవసరము లేదని మున్సిపల్ అధికారులకి తెలియకపోవడం బాధాకరం అంటూ ఆరోపించారు.. అనుమత్తుల్లేని అక్రమ షెడ్లు,అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోలేని కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, టిపిఎస్ సంజునా, అధికారపార్టీ నేతల సిఫార్సులతో తమ కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని కూల్చివేయడం అవగాహనా రాహిత్యం అంటూ ఆరోపించారు.. కమర్షియల్ పర్మిషన్‌లు ఇవ్వాల్సిన చోట రెసిడెన్షియల్ అనుమతులు ఇస్తూ..! లక్షలు దండుకుంటున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు మున్సిపల్ చట్టాలపై అవగాహన లేకుండా కూల్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు..











# దుండిగల్ మండలంలో..
# ప్రభుత్వ భూముల దోపిడి..



కార్యాలయం డోర్‌కి వినతిపత్రం కట్టి నిరసన తెలియజేస్తున్న సతీష్, జైశంకర్..

## చర్యలు చేపట్టాలని ఆకుల సతీష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా..
## దరఖాస్తుని కార్యాలంలోని డోర్‌కి కట్టి నిరసన తెలిపారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 18:** ప్రభుత్వ భూముల కబ్జాదారులకు సహకరిస్తున్న దుండిగల్ మండలం తహసీల్దారును తక్షణమే బదిలీ చేయాలని..!కలెక్టర్ జోక్యం చేసుకుని విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. శనివారం దుండిగల్ ఎమ్మార్వో కార్యాలయం ముందు సుమారు 50 మందితో సతీష్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు..దుండిగల్ మండలం లోని దొమ్మర పోచంపల్లి సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలో నిర్మించి..! మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సుమారు 20 గుంటలు అదనంగా కబ్జా చేయడంపై..!తహాశీల్దార్ చర్యలు తీసుకోకుండాహాకబ్జాదారులకు అనుకూలంగా నివేదిక ఇవ్వడంపై సతీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. మండలం లోనిహాప్రభుత్వ సర్వే నెంబర్లు దొమ్మర పోచంపల్లి 120లో వివిద సబ్ డివిజన్లలో కబ్జాలు.. 120లోనే బీఆర్ఎస్ 20 గుంటలు ఆక్రమణ..? సర్వే నెం.157, 156, తోపాటు.. బహుదూర్‌పల్లి సర్వే నెం.227, 131 ప్రభుత్వ భూమిలో కబ్జాలు.. దుండిగల్ గ్రామ శివారు సర్వే నెంబర్ 453, 454, 323, 684 ప్రభుత్వ భూమిలో కబ్జాలు.. గాగిల్లాపూర్ సర్వే నెం. 214, 213 ప్రభుత్వ స్థలం.. బౌరంపేట్ సర్వే నెంబర్ 166, 472, ప్రభుత్వ భూమి.. మల్లంపేట్ సర్వే నెంబర్ 170, ప్రభుత్వ భూములపై తహశీల్దార్ నిర్లక్ష్యం వహిస్తూ..! కబ్జాలపై చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్న ఎమ్మార్వోను బదిలీ చేయాలని సతీష్ డిమాండ్ చేశారు.. ప్రభుత్వ భూములు కబ్జా చేసిన బీఆర్ఎస్ నేతలు, పలువురు కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని దుండిగల్ ఎమ్మార్వో కార్యాలయం ముందు బైటాయించి ధర్నా నిర్వహించారు.. ఓపెన్ దరఖాస్తును కార్యాలయం డోర్‌కి కట్టి నిరసన తెలిపారు..






దుండిగల్ తహశీల్దార్ కార్యాలయం ముందు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ధర్నా..

- దుండిగల్ తహశీల్దార్‌ను తక్షణమే బదిలీ చేయాలని నిరసన కారుల డిమాండ్..
- సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమి 20 గుంటల స్థలం కబ్జాపై తహశీల్దార్ తప్పుడు రిపోర్ట్..?
- కబ్జా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ ధర్నా..
- బీఆర్ఎస్ నేతలకి, కబ్జాదారులకి కొమ్ముకాస్తున్న తహశీల్దార్‌పై చర్యలకి సతీష్ డిమాండ్..
- మండలం లోని పలు ప్రభుత్వ సర్వే నెంబర్ల ఆక్రమణలపై విచారణ జరిపించాలని డిమాండ్..

## బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు వత్తాసుగా తహశీల్దార్: ఆకుల సతీష్..

ప్రభుత్వం మారినా బీఆర్ఎస్ పార్టీ నేతలకు అధికారుల ఊడిగం ఇంకా కొనసాగుతుందని ఆకుల సతీష్ విమర్శించారు.. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ దుండిగల్ మండలం పరిధిలో గత సంవత్సరం పైగా పనిచేస్తున్న ప్రస్తుత తహశీల్దార్..! బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ భూముల పరిరక్షణను విస్మరించి విధులు నిర్వర్తిస్తున్నారని సతీష్ ఆరోపించారు.. కొందరు కబ్జాదారులను ప్రోత్సహించే విధంగా, తహశీల్దార్‌ను అన్న విషయం మరిచి, కబ్జాదారుల కార్లలో చెట్టాపట్టాలు వేశారని ఆరోపించారు..గతంలో ఉన్న మహిళా తహశీల్దార్లు అయినప్పటికీ బాధ్యతతో విధులు నిర్వర్తించారని అన్నారు.. బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలోనూ సీసీరోడ్డు నిర్మాణాన్ని 2023 ఆగష్టు నెలలో ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినప్పటికీ..! అప్పటి తహశీల్దార్, ఆర్ఐ ఇద్దరూ మహిళ అధికారులు రోడ్డు నిర్మాణాన్ని బాధ్యతగా పనులు నిలిపి వేశారని.. ప్రస్తుత తహశీల్దార్ నిర్లక్ష్యం వహించి సరైన నివేదికను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళకుండా సీసీరోడ్డుకి ప్రస్తుత తహశీల్దార్ సహకారంపై సతీష్ ఆరోపించారు..

### నిరసన ధర్నాపై ప్రధాన డిమాండ్లు..

తహశీల్దార్ గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులుగా ఉన్న టిఆర్ఎస్ నాయకులకు అండగా ఉంటూ.. ఫిర్యాదులు చేసినప్పటికీ కొన్నిటిపై మాత్రమే నామమాత్రపు చర్యలు తీసుకుని..! చివరికి టిఆర్ఎస్ కార్యాలయంలో 20 గుంటల ప్రభుత్వ భూమి రోడ్డు కోసం ఆక్రమించుకొని నిర్మించుకున్న చర్యలు తీసుకోకుండా..! సహచట్టం కింద సమాచారం అడిగినా..! బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చెప్పినట్టు రిపోర్ట్ ఇవ్వడంపై నిరసన తెలిపారు.. ప్రధాన డిమాండ్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అదనంగా 20 గుంటల ప్రభుత్వ భూమిని తక్షణమే స్వాధీన పరచుకోవాలి..! బాధ్యులైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీపై కేసు నమోదు చేయాలి..! ప్రభుత్వ భూముల ఆక్రమణలు అక్రమ నిర్మాణాలు నియంత్రించాలి..! దోషులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.. ప్రభుత్వ భూములు పరిరక్షించడంలో విఫలమైన ప్రస్తుత ఎమ్మార్వోని తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్, అమలేశ్వరి, చందు, అరుణ్ రావు, పులి బలరాం, సుహాసిని శక్తి, కవితా రెడ్డి,శ్యాం కుమార్ రెడ్డి, రమేష్, సుధాకర్ రెడ్డి, మహేష్, కుమార్ గౌడ్, రాజు, పాండు, ప్రశాంత్ ,గణేష్, ముఖేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



గండిమైసమ్మ చౌరస్తా నుండి ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ర్యాలీ..



తహశీల్దార్ ఆఫీస్ ముందు బైటాయించి నిరసన ధర్నా..

ఆకుల సతీష్ ప్రెస్‌మీట్..



# శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

## మొదటి ఆదివారం పట్నం వారం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

### పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట పెన్ పవర్:** మొదటి ఆదివారం పట్నం వారం సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి టెంపుల్ పరిసర ప్రాంతాలను దర్శన ప్రాంతాలను, వీఐపీ పార్కింగ్ జనరల్ పార్కింగ్ దర్శన ప్రదేశాలను, పరిశీలించారు. పోలీస్ అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. బందోబస్తుకు వచ్చే పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి దిశా నిర్దేశం చేశారు, ప్రతి ఒక్కరూ సరియైన సమయానికి వచ్చి విధులు నిర్వహించాలని దర్శనానికి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. బందోబస్తు విషయంలో కానీ ఏ విషయంలోనైనా ఎలాంటి సమస్యలు ఉన్నా చేర్యాల సిఐ, హుస్నాబాద్ ఏసిపి, కొమురవెల్లి ఎస్ఐ లకు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ఎగ్జిట్ వైపు నుండి ఎవరిని కూడా దర్శనానికి పంపవద్దని సూచించారు. క్యూలైన్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బందోబస్తు నిర్వహించాలని సూచించారు. బందోబస్తు నిర్వహించే అధికారులు సిబ్బంది రిలీవర్ వచ్చేంతవరకు ఆ ప్రదేశాన్ని వదిలి వెళ్ళకూడదని సూచించారు.

ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది రోడ్లపై వాహనాలు నిలపకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూపార్కింగ్ ప్రదేశాలకు పంపించాలని సూచించారు. దొంగతనాలు పిక్ ప్యాకెటింగ్ జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు. సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ లో 24చీ7 నిఘా ఉంచాలని సూచించారు. బందోబస్తు వచ్చే పోలీస్ అధికారులకు సిబ్బందికి అకామిడేషన్ మరియు భోజన సదుపాయాలు సమకూర్చడం జరుగుతుందన్నారు.

మొదటివారం పట్నం వారం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి బందోబస్తును 3 సెక్టార్లుగా విభజించడం జరిగింది:

టెంపుల్ ఆవరణ చుట్టుపక్కల దర్శన ప్రదేశాలు ఒక సెక్టరుగా తోటబావి పట్నం వేసే ప్రదేశం



రెండవ సెక్టార్

పార్కింగ్ ప్రదేశాలు రెండవ సెక్టార్గా విభజించడం జరిగింది. ప్రతి ప్రదేశాన్ని పరిశీలించి భారీ కేటింగ్ తదితర అంశాల గురించి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహించాలని అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు.

వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయడం జరిగింది కంట్రొల్ రూంను ఏర్పాటు చేస్తున్నాం ప్రతి డిపార్ట్మెంట్ సంబంధించిన వారు కంట్రోల్ రూంలో అందుబాటులో వుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు మరియు విఐపి దర్శనం, శీఘ్ర దర్శనం, సాధారణ దర్శనం మూడు విభా మూడు విభాగాలుగా విభజించడం జరిగింది. కళ్యాణ వేదిక వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది, పార్కింగ్ ప్రదేశాలలో మరియు టెంపుల్ ఆవరణలో 80 సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘాఏర్పాటు చేయడం జరుగుతుంది. అడిషనల్ డీసీపీలు 2, ఎసిపిలు 4, సిఐలు14, ఎస్ఐలు 28, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు,మహిళా కానిస్టేబుళు ,,మహిళ హోంగార్డులు, బీడీ టీమ్స్, యాక్సెస్ కంట్రోల్, రోప్ పార్టీ మొత్తం అధికారులు సిబ్బంది 510, మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

పార్కింగ్ ప్రదేశాలు:

తోటబావి సమీపంలో ఎడమవైపు చుట్టు కాంపౌండ్ వాళ్ళు ఉన్న ప్రదేశంలో విఐపి పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.

చేర్యాల, కిష్టంపేట మరియు సిద్దిపేట, కొమురవెల్లి కమాన్ నుండి వచ్చే వాహనదారులు కొమురవెల్లి బస్టాండ్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.

హైదరాబాద్, ప్రజ్ఞాపూర్, కొడకండ్ల, చిన్న కిష్టాపూర్ కొండపోచమ్మ టెంపుల్ నుండి వచ్చే వాహనదారులకు పెట్రోల్ పంపు వెనుక భాగమున, పద్మశాలి నిత్య కళ్యాణ సత్రం ఎడమ వైపు ఉన్న ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.

పార్కింగ్ ప్రదేశాల్లో తప్ప ఇతర ప్రాంతాలలో ఎవరు వాహనాలు పార్కు చేసుకోవద్దు వాహనాలు టెంపుల్ ఆవరణలోనికి అనుమతి లేదు.

శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి వాహనాలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసి ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకుని వెళ్లాలని సూచించారు.

కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి టెంపుల్ ఆవరణ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసిపి సతీష్, చేర్యాల సిఐ శీను, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, కొమురవెల్లి ఎస్ఐ రాజు, ఇన్స్పెక్టర్లు,సిఐలు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నా మూట నా ఇష్టం అక్కడే పెడతా కావాలంటే రేవంత్ రెడ్డి తో చెప్పుకో పో...

**నిర్మల్: పెన్ పవర్:** నా మూట నా ఇష్టం ఇక్కడ్నే పెడతా.. కావాలంటే రేవంత్ రెడ్డికి చెప్పుకో పో.అంటూ కండక్టర్ చొక్కా పట్టుకుని వార్నింగ్ ఇచ్చింది ఓ మహిళ. బస్సు కండక్టర్ తో ఓ మహిళా ప్రయాణికురాలు వాగ్వాదానికి దిగిన వీడియో వైరల్ అవుతోంది. నిర్మల్ డిపోకు టీఎస్ 18 టీ 8485,చెందిన పల్లె వెలుగు బస్సు శుక్రవారం రాత్రి ఏడు గంటలకు నిర్మల్ నుండి బైంసాకు బయలుదేరింది. అయితే బైంసా మండలం దేగామ్ గ్రామానికి చెందిన ఎల్క బాయి అనే మహిళ లగేజీతో బస్సులో ఎక్కింది. అడ్డంగా లగేజీ పెట్టడంతో కండక్టర్ డీఆర్ స్వామి లగేజీ దారిలో నుంచి తీసేయాలని లేదంటే బస్సు దిగిపోవాలన్నాడు. మూటలు ఇలా అడ్డం పెడితే ప్రయాణికులుఎలా ఎక్కుతారని, కండక్టర్ వాదించగా..బస్సు నాదైతే నిన్ను ఇందులో ఎక్కించు కునే వాడిని కాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీంతో ఆ మహిళ నా మూట నా ఇష్టం ఇక్కడ్నే పెడతా.. కావాలంటే రేవంత్ రెడ్డికి, చెప్పుకో పో అంటూ బస్సు కండక్టర్ చొక్కా పట్టుకుని మరీ వార్నింగ్ ఇచ్చింది..

# ఉద్యోగుల వేతనాలు చెల్లించడంలేదు



**హైదరాబాద్ పెన్ పవర్:** నెలలు గడుస్తున్నా వేతనాలు చెల్లించక పోవడటం పట్ల ప్రభుత్వం పై మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేసారు.

ఇచ్చిన హామీలు అమలు చేసామని ఢిల్లీకి వెళ్లి అబద్దాలు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మీ పాలనలో వేతనాలు అందక ఉద్యోగులు రోడ్డెక్కుతున్న దుస్థితి వుంది. ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన మీకు చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరం. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక వెతలు పడుతున్నారు.

ఎంజీఎన్ఆర్ఈజీఎస్ లో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేల మంది చిరు ఉద్యోగులు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్న దయనీయ పరిస్థితి వుందని అన్నారు.

దాదాపు అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం. నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారు. కండ్లు కాయలు కేసులా జీతాల కోసం ఎదురుచూస్తున్నారు. కుర్చీ కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామనే డబ్బా ప్రచారం చేసుకోవడం మానేసి పాలనపై దృష్టి సారించాలని సూచిస్తున్నాం. ఇప్పటికైనా చిరు ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# దాతలు ఆదుకోండి.. అధికారులు స్పందించండి

**భద్రాద్రి పెన్ పవర్:** పినపాక మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కులపగిరి రాజేష్ తన ఎడమ కాలును కోల్పోయాడు. డాక్టర్లు 85% గా సదరం సర్టిఫికెట్ మంజూరు చేశారు. తన కొడుకు హిమకేష్ (ఏడు సంవత్సరాలు - మరుగుజ్జు) కు శారీరక ఎదుగుదల లేదని నిర్ధారించిన డాక్టర్లు 50% సదరం సర్టిఫికెట్ మంజూరు చేశారు. రాజేష్ తన ఎడమకాలను కోల్పోవడంతో కుటుంబంలో వారు దిక్కుతోచని స్థితిలో సతమతం అవుతున్నారు. పూట గడవడమే కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తనకు మూడు చక్రాల ఎలక్ట్రిక్ బండిని అందించాలని, సీతారాంపురంలో తనకు గల ఖాళీ స్థలంలో



ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, తనకు తన కొడుకుకి పెన్షన్ మంజూరు చేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ప్రస్తుతం వారి భార్య దేవకి, కూతురు కాషిణి జై, కొడుకు హిమకేష్ తో కలిసి బయ్యారంలో అద్దెఇంట్లో నివాసం ఉంటున్నారు. విషయం తెలుసుకున్న పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సంక్షేమ సమితి అధ్యక్షులు మహమ్మద్ బసిరుద్దీన్ వారి కుటుంబ పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, వారికి 25 కిలోల బియ్యం కొంత నగదును సహాయంగా అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. దాతలు ఎవరైనా ఉంటే వారి కుటుంబానికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

## విక్రాంత్ కుమార్ సింగ్ ఏ ఎస్పీ కి ఫ్యాషన్ ఫ్రూట్ మొక్కను బహుకరించిన

హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ళ.భూపతిరావు

**భద్రాద్రి పెన్ పవర్: :** భద్రాచలం శనివారం ఏఎస్పీ కార్యాలయం లో విక్రంత్ కుమార్ సింగ్ ఏ ఎస్పీ నీ కలసి ఫ్యాషన్ ఫ్రూట్ మొక్కను( అవుట్ డోర్ ప్లాంట్) అందజేయడం జరిగినది. గతం లో ఏఎస్పీ కార్యాలయం లో చేపట్టిన పూలతోటలు , పండ్ల తోటల పెంపకం వాటి పోషణ మొదలగు విషయాల గురించి వివరంగా చర్చినీడం జరిగినది. గ్రీన్ భద్రాద్రి కార్యక్రమాలు పచ్చద నానికి గత పన్నెండు సం.లు బట్టి భద్రాద్రి లో మేము చేస్తున్న కృషిని అభినందించారు. ఏఎస్పీ స్వయంగా మొక్కల ప్రేమికులు ఇండోర్ మొక్కలు గురించి ఆసక్తి కనబరిచారు. మీరు గతంలో ఎస్పీ కార్యాలయం లో చేపట్టిన తోటలకు సహకారం అందించి నట్లుగానే అదే స్ఫూర్తి ని కొనసాగించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకం వాటి పోషణ, నిర్వహించ వలసిన యాజమాన్య పద్ధతులు గురించి వారికి విపులంగా వివరించడం జరిగినది. నా తరపున మీకు కావలిసిన సలహాలు సూచనలువి ఎల్లపుడు అందిస్తానని తెలియ జేయడం జరిగినది.

## అమిత్ షా దేశ ద్రోహి వైఎస్ షర్మిలా రెడ్డి

**పెన్ పవర్:** అంబేద్కర్ ని అవమానించిన అమిత్ షాకు ఆంధ్రలో అడుగుపెట్టే అర్హత లేదని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు.
అమిత్ షా పర్యటనను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేయాలని పార్టీ నాయకత్వానికి పిలుపునిస్తున్నాం. దేశ ప్రజలకు వెంటనే అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి. తక్షణం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాజ్యాంగ నిర్మాతను అవమానించడం అంటే దేశ ద్రోహంతో సమానం. నిండు సభలో అంబేద్కర్ గారిని హేళన చేస్తూ మాట్లాడిన అమిత్ షా దేశ ద్రోహి. దేశ ద్రోహుల వ్యాఖ్యలను ఖండించకుండా, క్షమాపణలు చెప్పాలని అడగకుండా, అతిథి మర్యాదలు చేసే వాళ్ళు కూడా ఈ దేశానికి ద్రోహం చేసినట్లే. వారితో వేదిక పంచుకొనే పార్టీలు, మౌనంగా ఉండే పార్టీలు దేశానికి ద్రోహం చేస్తున్న పార్టీలే. కూటమిలోని టీడీపీ, జనసేనలను, అలాగే వైసీపీని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. రాష్ట్రంలోని దళిత, బహుజన, ఆదివాసీ, మైనారిటీ ప్రజల మీద గౌరవం ఉంటే అమిత్ షాతో బహిరంగ క్షమాపణలకు డిమాండ్ చేయండని అన్నారు.

## నాగోబా జాతరకు మంత్రి సురేఖకు ఆహ్వానం

**హైదరాబాద్: పెన్ పవర్:** ఆదిలాబాద్ జిల్లా ఖేస్లాపూర్ లో నిర్వహించనున్న నాగోబా జాతరకు, నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో చేపట్టనున్న వసంత పంచమి ఉత్సవాలకు రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ ని దేవాదాయ శాఖ ఆహ్వానించింది. ఈ మేరకు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, బాసర ఆలయ ఇంఛార్జి కార్యనిర్వహణాధికారి ఎన్. నవీన్ కుమార్, సహాయ కార్యనిర్వహణాధికారి ఆర్. సుదర్శన్, వేదపండితులు మంత్రి సురేఖని హైదరాబాద్ జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. నాగోబా జాతర, వసంత పంచమి ఉత్సవ ఆహ్వాన పత్రికను అందించి, వేడుకలకు ఆహ్వానించారు.జనవరి 28 నుంచి 31 వరకు నాగోబా జాతరను, ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు వసంత పంచమి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో మంత్రి సురేఖ కి తెలిపారు. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవ ఆహ్వానపత్రికను మంత్రి కి చదివి వినిపించారు. వేదపండితులు మంత్రి సురేఖ కి అమ్మవారి తీర్థ ప్రసాదాలను, శేషవస్త్రాలను అందించి, వేదాశీర్వచనం చేశారు. ఆలయ సిబ్బంది, అర్చకులతో కలిసి మంత్రి సురేఖ బాసర జ్ఞాన సరస్వతి వసంత పంచమి ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు నవీన్ శర్మ, సంజయ్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# 20లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి, పెన్ పవర్:** ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.శనివారం గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి శివారు, భూపాలపల్లి మండలం సుభాష్ కాలనిలో జరుగుతున్న రైతు భరోసా, ఆహార భద్రతా కార్డుల విచారణ ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. తనిఖీ లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చేస్తున్న ఈ సర్వేలో అర్హులైన ఏ ఒక్కరు మిస్ కావొద్దని సూచించారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియను ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పలు సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ వివరాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనలో సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు . క్షేత్రస్థాయి విచారణ ఈ నెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణకు సన్నద్ధం కావాలని అన్నారు. ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో క్షేత్రస్థాయిలో విచారణ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ది చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులకు అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో జాభితాను చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, గణపురం, భూపాలపల్లి తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అంటే 3అక్షరాలు కాదు... ప్రభంజనం

- భారతరత్న కోసం ప్రయత్నిస్తున్నాం... వస్తుంది
- ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎపిలో సంక్షేమ పథకాల అమలు
- ఎన్టీఆర్ ఘాట్ లో మంత్రి నారా లోకేష్ ఘన నివాళి

**హైదరాబాద్: పెన్ పవర్:** ఎన్టీఆర్ అంటే కేవలం మూడు అక్షరాలు కాదు... తెలుగుజాతి చరిత్రలో ఓ ప్రభంజనం. సినిమాల్లో, రాజకీయాల్లో నెం.1గా నిలచిన వ్యక్తి. అన్నిరకాల సినిమాలుచేసి తనదైన ముద్రవేశారు. రాజకీయాల్లోకి వచ్చిన 9నెలల్లో ప్రభంజనం సృష్టించి టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎపి విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అన్న ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ లో తల్లి భువనేశ్వరితో కలిసి మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే, జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో ఎన్టీఆర్ ఘాట్ మారుమోగింది. అనంతరం ఘాట్ వద్ద సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు తలెత్తుకు తిరిగేలా చేశారు. ఆనాడు తెలుగువారంటే మదరాసీలు అనే వారు. తెలుగుజాతి గర్వించేవిధంగా మనగళాన్ని ఢిల్లీలో విన్పించారు. ఆయనను అన్యాయంగా బర్త్ రఫ్ చేస్తే తెలుగుజాతి యావత్తు ఏకతాటిపైకి వచ్చి పోరాడి తిరిగి ముఖ్యమంత్రిని చేశారు. ఎన్టీఆర్ భారతరత్న డిమాండ్ ఉంది, కేంద్రంతో మాట్లాడుతున్నాం, తప్పనిసరిగా ఇస్తారని ఆశిస్తున్నాం.

### ఎపిలో అభ్యవృద్ధి గాడిన పడుతోంది

ఒకవ్యక్తితో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ... ఈనాడు కోటిమంది సభ్యులుగల కుటుంబంగా మారడం గర్వంగా ఉంది. ఏ ఆశయాలతో అన్న ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారో ఆ ఆశయాల కోసం అందరం కలసికట్టుగా కృషిచేస్తాం. తెలుగువారు ఎక్కడున్నా వారిని ఉన్నతస్థానంలో ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తాం. మేము కొన్నిసార్లు పొరపాటు నిర్ణయాలు తీసుకున్నా కార్యకర్తలే మమ్మల్ని దారిలో పెడతారు. గత ఏడునెలలుగా చంద్రబాబుగారి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి తిరిగి గాడిలో పడింది, నిర్మాణాత్మకంగా, అర్థవంతంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళతాం. అటు ఎపి, ఇటు తెలంగాణా రాష్ట్రాలు తెలుగుజాతి కోసం కలసికట్టుగా పనిచేయాలని కోరుకుంటున్నాం. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఉమ్మడి రాష్ట్రంలో అందరూ కలిసికట్టుగా పోరాడి సాధించుకున్నాం. వాజ్ పేయి గారు ప్రధానిగా ఉన్నపుడు నిర్వహణ కష్టంగా మారితే నాడు చంద్రబాబు, ఎర్రన్నాయుడు విశాఖ ఉక్కును కాపాడుకున్నారు. నేడు విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి చంద్రబాబు, ప్రధాని నరేంద్రమోడీ, నిర్మలా సీతారామన్, కుమారస్వామి ఉమ్మడిగా చర్చించి రివైవల్ ప్యాకేజి ప్రకటించారు. రాష్ట్రప్రభుత్వం పవర్, వాటర్ సబ్సిడీ ఇచ్చి విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు అన్నివిధాలా సహాయ, సహకారాలను అందిస్తోంది. విశాఖ ఉక్కు ఎపికి వ్యూహాత్మకమైన ఆస్తి, దానిని కాపాడుకునేందుకు అన్నివిధాలా ప్రయత్నించి ఏడునెలల్లో నిధులు సాధించుకున్నాం.

### తెలంగాణాలో పార్టీని పునర్నిర్మిస్తాం

ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక విశ్రమించకుండా పేదల కోసం 2రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారు. పరిపాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు, మహిళలకు ఆస్తిలో సమానహక్కు వంటి సంస్కరణలు తీసుకువచ్చారు. అన్నఎన్టీఆర్ తీసుకువచ్చిన సంస్కరణలు కేవలం ఆకలి తీర్చడానికే కాదు, పక్కాగృహ నిర్మాణం, జనతావస్త్రాల పథకాలను తెచ్చారు. వాటిని మేం ముందుకు తీసుకెళు న్నాం. ఇప్పుడు కాలం మారింది, మారిన అవసరాలను పరిగణనలోకి తీసుకొని కొత్త పథకాలను ఎపిలో అమలు చేస్తున్నాం. అన్ కండీషనల్ గా మేము ఎన్డీఎలో చేరాం. తెలుగుప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ స్ఫూర్తితో మేం అహర్నిశలు పనిచేస్తున్నాం. తెలంగాణా పార్టీలో పునర్నిర్మాణం చేయాల్సి ఉంది.స్వచ్ఛందంగా ప్రజలేవచ్చి 1.60 లక్షలమంది సభ్యత్వం తీసుకున్నారు. గతంలో తెలంగాణాలో అత్యధిక సభ్యత్వం ఉండేది. తెలుగుదేశం పార్టీపై తెలంగాణా ప్రజల్లో ప్రేమ, అభిమానాలు ఉన్నాయి. తెలంగాణాలో పార్టీ పునరుజ్జీవనానికి త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. ఈ కార్యక్రమంలో తెలంగాణా టిడిపి సీనియర్ నేతలు బక్కని నరసింహులు, అరవిందకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్‌లో సీఎం రేవంత్ టీమ్ బిజీ



**హైదరాబాద్, జనవరి 18 పెన్ పవర్:** తెలంగాణకు పెట్టుబడులను రప్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది సీఎం రేవంత్ టీమ్. రెండోరోజు అక్కడి పర్యవరణ, వాణిజ్య శాఖ మంత్రులతో సమావేశమైంది. పలు రంగాల్లో భాగస్వామ్యం కోసం ఇరుపక్షాలు విస్తృత చర్చలు జరిపాయి.తొలిరోజు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్-ఐటీఈ క్యాంపస్‌ను సందర్శించింది సీఎం రేవంత్ టీమ్. అందుబాటులో ఉన్న వనరులను టెక్నాలజీ సాయంతో ఎలా అందిపుచ్చుకుంటున్నారో గమనించింది. ఆ తర్వాత అక్కడి భారతీయులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు ముఖ్యమంత్రి.ఇందులో భాగంగా రెండోరోజు శనివారం ఆదేశ పర్యావరణ శాఖ, వాణిజ్యశాఖ మంత్రి గ్రేస్ ఫూ హై యెన్‌తో సమావేశమయ్యారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సాకారం చేయడానికి తమవంతు సహకారం అందించాలని కోరింది. తెలంగాణ ఆహ్వానాన్ని సింగపూర్ ప్రభుత్వం పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు.నెట్ జీరో ఫ్యూచర్ సిటీ, రివర్ మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, నీటి నిర్వహణ, తెలంగాణ సుస్థిరత ప్రణాళికలపై ఆసక్తి చూపింది. కొన్ని ప్రాజెక్టుల్లో ఇటు తెలంగాణ.. అటు సింగపూర్ ప్రభుత్వాలు కలిసి పని చేయనున్నాయి. దీనికి సంబంధించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నాయి.మరోవైపు ఐటీ- పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు అధికారులతో సహా ప్రతినిధి బృందం తెలంగాణలో పట్టణ ప్రణాళిక మరియు మౌలిక సదుపాయాలు, నీటి నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, క్రీడలు, సెమీ కండక్టర్లు, తయారీ, పర్యావరణం మరియు సుస్థిరత వంటి అనేక రంగాలలో పెట్టుబడి అవకాశాలను వివరించారు.సెమీ కండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో అడుగు ముందుకేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూలమైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి. ఐటీ-పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు.ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలో సెమీకండక్టర్

పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను తెలియజేశారు.తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. సెమీ కండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి పరిశీలన చేస్తామని తెలిపారు.తొలిరోజు సింగపూర్ విదేశాంగ మంత్రితోపాటు ఐటీఈ గురించి ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీని ప్రభుత్వం నిర్మిస్తోంది. అక్కడ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు.నైపుణ్యాల అభివృద్ధి శిక్షణలో పరస్పర సహకారంతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రతిపాదించారు. అందుకు ఐటీఈ సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ-స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి.

# క్రికెట్ లో చిరంజీవి పెట్టుబడులు..?

**హైదరాబాద్, జనవరి 18 పెన్ పవర్:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) లో ఇంటర్నేషనల్ లీగ్ టి-20 మ్యాచ్ లు ఆసక్తికరంగా జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ లీగ్ లో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తలుక్కున మెరిశారు. షార్జా స్టేడియంలో దుబాయ్ క్యాపిటల్స్ ? షార్జా వారియర్స్ జట్ల మధ్య శుక్రవారం రాత్రి ( జనవరి 17) జరిగిన మ్యాచ్ ని మెగాస్టార్ చిరంజీవి.. ఐసీసీ డైరెక్టర్ ముబాషిర్ ఉస్మాని, జీఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గ్రంధి తో కలిసి ఈ మ్యాచ్ ని తిలకించారు చిరంజీవి.వీరు మ్యాచ్ చూస్తున్న వీడియోని ఇంటర్నేషనల్ లీగ్ టి-20 తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేయడంతో వైరల్ గా మారింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. మొదట బ్యాటింగ్ చేసిన దుబాయ్ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. దుబాయ్ క్యాపిటల్ బ్యాటర్లలో షై హోప్ (83×), రోవ్ మెన్ పావెల్ (28), సికిందర్ రజా (27), బ్రాండన్ మెక్కలన్ (22) పరుగులతో రాణించారు. షార్జా బౌలర్లలో టీమ్ సౌథీ 2 వికెట్లు పడగొట్టగా.. మిల్లె, ఆదిల్ రషీద్, కరీమ్ తలో వికెట్ సాధించారు.అనంతరం 202 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన షార్జా టీమ్ 18.1 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. షార్జా బ్యాటర్ అవిష్కా ఫెర్నాండో 6 ఫోర్లు, 8 సిక్సర్లతో 81 పరుగులు చేసి మెరుపు ఇన్నింగ్స్ తో జట్టును గట్టెక్కించాడు. ఇక దుబాయ్ క్యాపిటల్స్ బౌలర్లలో దుష్మంత చమీరా ఒక్కడే మూడు వికెట్లు తీసి జట్టును ఆదుకునే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. అసలు విషయం ఏంటంటే.. మెగాస్టార్ చిరంజీవి ఈ మ్యాచ్ చూసేందుకు షార్జా వెళ్లలేదట.చిరంజీవి ఒక సినీ పరిశ్రమలోనే కాకుండా వివిధ రంగాలలో పెట్టుబడులు పెట్టిన గొప్ప వ్యాపారవేత్తగా కూడా మంచి పేరు తెచ్చుకున్నారు. హైదరాబాద్ లో అత్యంత ఖరీదైన ప్రాపర్టీలలో పెట్టుబడులు పెట్టారు చిరంజీవి. అలాగే ఊటీలో కూడా ఓ విలాసవంతమైన స్థలాన్ని కొనుగోలు చేశారు. అలాగే పలు రంగాలలో కూడా భారీగా పెట్టుబడులు పెట్టిన చిరంజీవి దృష్టి ఇప్పుడు క్రికెట్ పై పడిందట.చిరు క్రికెట్ లో పెట్టుబడులు పెట్టబోతున్నారని సమాచారం. అయితే ఈ విషయాన్ని ఓ అపరా చాణక్యుడుతో చర్చించారట. ఆయన ఎవరో కాదు ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాని, జీఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గ్రంధి. ఈయన గురించి మీకు తెలిసే ఉంటుంది. ప్రతి సంవత్సరం ఐపీఎల్ వేలంలో తనదైన టాలెంట్ తో కీలక ఆటగాళ్లను తక్కువ ధరకే సొంతం చేసుకుంటూ ఉంటాడు.

ఈ మాస్టర్ మైండ్ తనకు పోటీగా వచ్చిన వేరే ఫ్రాంచైజీల ఓనర్లను ట్రాప్ లో పడేసి, బిడ్ ని భారీగా పెంచుతూ హైలెట్ గా నిలుస్తుంటాడు. అయితే షార్జా స్టేడియంలో క్రికెట్ లో పెట్టుబడులు పెట్టే అంశంపై చిరంజీవి ఈయనతో చర్చించారట. ఈ ఏడాది జరగబోయే ఇంటర్నేషనల్ లీగ్ టి-20 లో చిరు పెట్టుబడులు పెట్టబోతున్నారని సమాచారం.

## బాలుడి దారుణ హత్య

**నిర్మల్ పెన్ పవర్:** నిర్మల్ రూరల్ మండలం చిట్యాల గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అడ్డిగ రిషి(14) అనే బాలుడిని ని గ్రామ చెరువు శివారులో బండరాలతో కొట్టి గుర్తు తెలియని వ్యక్తులు దారుణహత్య కు పాల్పడ్డారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పరిశీలించారు. డాగ్ స్క్వాట్స్, క్లూస్ టీమ్ రప్పించి ఆధారాలు సేకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామస్తుల సమాచారం మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. హత్యకు పాల్పడ్డ నిందితులను వెంటనే పట్టుకుంటామని తెలిపారు. ఆమె వెంట ఏ ఎస్ పి రాజేష్ మీనా, పోలీసు అధికారులు ఉన్నారు.

## మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో దుర్గగుడి వద్ద తాగునీటి సౌకర్యం కల్పన

**హైదరాబాద్ పెన్ పవర్:**విజయవాడ కనకదుర్గమ్మ గుడి ప్రాంగణంలోని ప్రసాదం కౌంటర్ వద్ద నెలకొన్న మంచినీటి సమస్యపై మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందించారు. మంత్రి ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగి భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. ఉదయం దుర్గగుడిలోని ప్రసాదం కౌంటర్ వద్ద తాగునీరు అందుబాటులో లేదని ఎక్స్ ద్వారా భక్తులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. సరైన నిర్వహణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్.. భక్తులకు కలిగిన అసౌకర్యంపై క్షమాపణలు చెప్పారు. తన టీం ద్వారా సమస్యను సంబంధిత శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి ఆదేశాలతో తక్షణమే రంగంలోకి దిగిన అధికారులు.. భక్తులకు కావాల్సిన మంచినీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో మంత్రి చొరవ పట్ల భక్తులు ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్టీఆర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే మాధవరం

**కూకట్ పల్లి పెన్ పవర్:**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేడు వసంత నగర్ లో మాజీ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ తెలుగు సినిమా రంగంలో అగ్ర నటుడిగా రాణించి ప్రత్యక్ష రాజకీయాలోకి వచ్చి ప్రజలను చైతన్య పరిచిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ఎంతోమంది నాయకులు ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నారని ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని సూచించారు.)

## సైబర్ నేర నియంత్రణకు మొబైల్ యాప్

**సికింద్రాబాద్: పెన్ పవర్:** సైబర్ నేరాలను నియంత్రించేందుకు కేంద్ర టెలికాం కమ్యునికేషన్ ఆధ్వర్యంలో నూతనంగా సంచార సారధి మొబైల్ ఆప్ ను ప్రారంభించినట్లు డిజిటి ప్రశాంత్ పాటిల్ తెలిపారు. కేంద్ర టెలికాం కమ్యునికేషన్ శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా దృశ్యమాధ్యమం ద్వారా డిల్లీలో మొబైల్ యాప్ తో పాటు ఇంట్రా సర్కిల్ రోమింగ్ 4జి, 2.0 ఎన్ బి ఎం లను ప్రారంభించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో సంచార సారధి మొబైల్ యాప్ ను రూపొందిం చినట్లు తెలిపారు. సైబర్ మోసాలను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ ఈ యాప్ ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. సంచార సారధి మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరం సైబర్ మోసగాళ్ళ ఫోన్ కాల్స్, మెసేజ్ లు ఎక్కడినుండి వచ్చాయనేది గుర్తించేందుకు వీలుంటుందని అన్నారు. వెంటనే టెలికాం సంస్థతో పాటు పోలీసులకు సమాచారం చేరుతుందని సైబర్ మోసాలు చేసే వారిని పట్టుకునేందుకు ఈ యాప్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. 33 గ్రామాలకు 4జి సేవలు అందించడానికి 253 కొత్త సైట్లు మంజూరు చేయబడ్డాయని,ఇప్పటికే 196 గ్రామాలకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఎన్ బి ఎం 2.0 కింద గ్రామీణ ప్రాంతాలలో బ్రాడ్ బ్యాండ్ ఇంటర్నెట్ కనెక్షన్లను పెంచడంతోపాటు వాటి వేగవంతమైన సామర్థ్యంతో కూడిన ఇంటర్నెట్ సేవలను సైతం అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు.

## రాయలసీమకు తాగు, సాగు నీరందించిన మహానుభావుడు ఎన్టీఆర్

హైదరాబాద్ పెన్ పవర్:రాష్ట్రంలో ఇరిగేషన్ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడంతో పాటు రాయలసీమ ప్రాంతానికి తాగు, సాగు నీరు అందించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అసలు సంక్షేమం అంటే ఏంటో తెలియని రోజుల్లోనే దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్ అని నిమ్మల అన్నారు.

## రెండు బస్సులు ఢీ?..ఇద్దరు మృతి

సూర్యాపేట పెన్ పవర్: సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సూర్యాపేటలోని ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొని ఇద్దరు మృతిచెందారు. ముందు వెళ్తు న్నయోలో ప్రైవేట్ బస్సును వెనుక నుంచి వేగంగా జింగ్ ట్రావెల్ బస్సు ఢీ కొట్టింది. స్పీడ్ బ్రేకర్ ఉండటంతో ముందు వెళ్తున్న బస్సు నెమ్మదిగా వెళ్లింది. అయితే అది గమనించని వెనుకాల బస్సు డ్రైవర్ అతివేగంగా వచ్చి ముందు బస్సును ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. వెనుక బస్సు బలంగా ఢీకొట్టడంతో ముందు వెళ్తున్న బస్సు అద్దాలు పగిలిపోయాయి. బస్సు అద్దాలు పగలడంతో అందులో ఉండే క్లీనర్ సాయి ఒక్కసారిగా రోడ్డుపై పడిపోయారు. రోడ్డుపై పడిపోయిన క్లీనర్ పై నుంచి వెనుకాల ఉన్న బస్సు వెళ్లింది. దీంతో క్లీనర్ అక్కడికక్కడే మృతిచెందాడు. బస్సులో ఉన్న ప్రయాణికుడు గుండెపోటుతో మృతిచెందాడు. మృతులు గుంటూరు వాసులుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం జరగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

## అఫ్జల్ గంజ్ కాల్పుల కేసులో పోలీసుల పురోగతి

హైదరాబాద్ పెన్ పవర్: అఫ్జల్‌గంజ్ కాల్పుల ఘటనలో పోలీసులు పురోగతి సాధించారు. అఫ్జల్‌గంజ్ నుంచి ఆటోలో సికింద్రాబాద్ వెళ్లిన నిందితులు అక్కడ బట్టలు, బ్యాగులు కొనుగోలు చేశారు. తిరుమలగిరి వద్ద ఓ నిర్మానుష్య ప్రదేశంలో బట్టలు, బ్యాగులు మార్చుకున్నారు. తిరుమలగిరిలో బ్యాగులను నిందితులు వదిలేశారు. ట్రాలీ బ్యాగ్‌ను అక్కడే వదిలేసి పారిపోయారు. సుచిత్ర వైపు నిందితులు పరారైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ట్రాలీబ్యాగులను స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. దాదాపు పది బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఖచ్చితంగా కేసును ఛేదిస్తామని పోలీసులు చెబుతున్నారు.

## పోలవరం డయాఫ్రం నిర్మాణ పనులు ప్రారంభం

పోలవరం పెన్ పవర్: ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద నూతన డయాఫ్రం వాల్ నిర్మాణానికి అడుగులు పడ్డాయి. గత వైఎస్సార్సీపీ హయాంలో ప్రాజెక్టు పనులు నిలిచిపోగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులను వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలోనే కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన పనులను ఇవాళ కాంట్రాక్టు సంస్థ ప్రారంభించింది.ఇందులో భాగంగా కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను జలవనరుల శాఖ అధికారులు ప్రారంభించారు. ముందుగా ప్రాజెక్టు ప్రాంతంలో లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. అనంతరం భారీ యంత్రాలకు పూజలు చేశారు. పనులను బావర్ కంపెనీ ప్రతినిధులు ప్రారంభించగా ఇరిగేషన్ అధికారులు సమీక్షించారు. ఈ నిర్మాణం కోసం ప్లాస్టిక్ కాంక్రీట్-టీ5 మిశ్రమాన్ని వినియోగించనున్నారు. కనిష్ఠంగా 20 మీటర్లు, గరిష్ఠంగా 94 మీటర్ల లోతు నుంచి నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకోసం 3 ట్రెంచ్ కట్టర్లు, 3 భారీ గ్రాబర్లు, 3 డిశాండింగ్ యూనిట్లు వంటి భారీ యంత్రాలను జర్మనీ నుంచి తెప్పించారు.

# ఇంజినీరింగ్ కోర్సులకు కొత్త ఫీజులు!

హైదరాబాద్ పెన్ పవర్:
: రాష్ట్రం లో ఇంజనీరింగ్, ఫార్మసీ,మేనేజ్‌మెంట్, న్యాయవిద్య, ఉపాధ్యాయ విద్యతో ఇత ర వృత్తి కోర్సులకు ఈసారి కొత్త ఫీజులు అమలులోకి రానున్నాయి. రాష్ట్రంలో వృ త్తి విద్యా కోర్సులకు గత మూడేళ్ల క్రితం అమలు చేసిన ఫీజుల కాలపరిమితి 20 2425తో ముగిస్తుంది. ఈ నేపథ్యంలో 2025-26 నుంచి 2027-28 వరకు అమలు కానున్న వృత్తి విద్యా కోర్సుల ఫీ జులను ఈసారి తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ ఖరారు చేయనున్నది. మూడేళ్ల కు ఒకసారి టీఏఎఫ్ఆర్సి ఫీజులను స మీక్షించి కొత్త ఫీజులను ఖరారు చే స్తుం ది. ఈ మేరకు 2022-23, 2023 -24, 2024-25 విద్యాసంవత్సరాలకు కమిటీ సిఫార్సుల మేరకు 2022 జులైలో ఫీజులను ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే.కాగా, 2025-26 నుంచి కొత్త ఫీజులు అమల్లోకి రావాల్సి ఉంది. కళాశాలల్లో మౌలిక వసతులు, అధ్యాపకుల వేతనాలతో కూడిన ఆదాయ, వ్యయాలను పరిగణలోకి తీసుకుని టిఎఎఫ్ఆర్సి ఫీజులను ఖరారు చేస్తుంది. ఇప్పుడు టిఎఎఫ్ఆర్సి ఖరారు చేసే ఫీజు వచ్చే మూడేళ్లకు అమలవుతుంది. ద్రవ్యోల్బణం ఆధారంగా ఫీజుల పెంపు ఉండే అవకాశం ఉంది. ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సులకు 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ప్రైవేట్ యాజమాన్యాలు, అధికారులు అభిప్రాయపడుతున్నారు. మూడేళ్ల క్రితంతో పోల్చితే వృత్తి విద్యా కళాశాలల నిర్వహణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలో ప్రతి కోర్సులో కొంత మేర పెంపు తప్పనిసరిగా కనిపిస్తుందని పేర్కొంటున్నారు.



కౌన్సెలింగ్ ప్రారంభం నాటికి ఫీజులు ఖరారు చేసేలా చర్యలు
వృత్తి విద్యా కోర్సులకు జూన్ లేదా జులైలో కౌన్సెలింగ్ చేపట్టే అవకాశం ఉన్నందున ఆ సమయానికే ఫీజులను ఖరారు చేసేలా టిఎఎఫ్ఆర్సి చర్యలు చేపడుతోంది. రాష్ట్రంలో కొన్ని కాలేజీల్లో ఫీజు రూ. లక్షకుపైగా ఉండగా, మిగతా కాలేజీల్లో రూ. లక్షలోపు ఉంది. ఈసారి 15 శాతం మేర ఫీజులు పెంచాలని కాలేజీల యాజమాన్యాలు భావిస్తున్నట్లు తెలిసింది. అందుకు టీఏఎఫ్ఆర్సీ ఆమోదం తెలిపితే ఇంజనీరింగ్‌లో వార్షిక ఫీజు కనిష్ఠంగా రూ. 60 వేల నుంచి రూ. 1.70 లక్షలకుపైగా ఉండే అవకాశం ఉన్నది. అంటే ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేయడానికి రూ. 3 లక్షల నుంచి రూ. 8 లక్షలు ఖర్చయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో వృత్తి విద్యా కోర్సుల్లో ఫీజుల ఖరారుకు గత మూడేళ్లలో కాలేజీల నిర్వహణ వ్యయంతోపాటు మౌలిక సదుపాయాల విస్తరణ,విద్యాప్రమాణాల మెరుగుదలకు చేసిన ఖర్చు వివరాలను యాజమాన్యాలు టిఎఎఫ్ఆర్సీకి ఇవ్వాలి. యాజమాన్యాలు సమర్పించిన కాలేజీల ఆదాయ వ్యయాల ఆధారంగా టిఎఎఫ్ఆర్సీ ఫీజులు ఖరారు చేస్తుంది. రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మసీ, న్యాయవిద్య, ఉపాధ్యాయ విద్య తదితర వృత్తి విద్యా కోర్సులకు వచ్చే మూడేళ్లపాటు అమలు చేయాల్సిన ఫీజుల ఖరారుకు తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టిఎఎఫ్ఆర్సి) షెడ్యూల్ విడుదల చేసింది. కళాశాలల యాజమాన్యాలు సమర్పించిన కళాశాలల ఆదాయ వ్యయాలను పరిశీలించి టిఎఎఫ్ఆర్సీ ఫీజులను ఖరారు చేయనున్నది.

# ముడా కుంభకోణం కేసులో సీఎం సిద్దరామయ్యకు షాక్..

బెంగళూరు , జనవరి 18 పెన్ పవర్:
మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఓఊం) ప్లాట్‌లను అక్రమంగా కేటాయించారనే ఆరోపణలపై మైసూర్‌కు చెందిన స్నేహమయి కృష్ణ, గంగరాజు ఫిర్యాదు మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇఆ) దర్యాప్తును ముమ్మరం చేసింది. తాజాగా ఈ కేసుకు సంబంధించి రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తల పేరిట నమోదైన రూ.300 కోట్ల విలువైన 142 స్థిరాస్తులను ఈడీ జప్తు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ స్వయంగా ఈ విషయాన్ని ట్విట్టర్ ఎక్స్‌లో తెలియజేసింది.ముడా సైట్ కుంభకోణంపై ఈడీ అధికారులు విచారణ చేపట్టారు. స్థిరాస్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్ల పేర్లపై రిజిస్టర్ అయ్యాయి. మైసూరుకు చెందిన గంగరాజు, స్నేహమయి కృష్ణ ఫిర్యాదు చేశారు. 300 కోట్లు రూపాయల ఈడి కేసుకు సంబంధించి అందిన ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేసింది. విలువైన సొత్తును జప్తు చేశారు.మీడియా ప్రకటన విడుదల చేసిన ఈడీ, సీఎం సిద్ధరామయ్య తదితరులపై కేసుకు సంబంధించి బెంగళూరు జోనల్ కార్యాలయంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ నిరోధక చట్టం, 2002 నిబంధనల ప్రకారం రూ. 142 స్థిరాస్తుల మార్కెట్ విలువ రూ.300 కోట్లు తాత్కాలికంగా జప్తు చేశారు. ఈ ఆస్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్లుగా పనిచేస్తున్న పలువురి పేర్లపై రిజిస్టర్ అయినట్లు పేర్కొంది.ఐపీసీ, 1860, అవినీతి నిరోధక చట్టం, 1988లోని వివిధ సెక్షన్ల కింద సీఎం సిద్ధరామయ్య తదితరులపై లోకాయుక్త పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా

ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ముడా స్వాధీనం చేసుకున్న 3 ఎకరాల 16 గుంట భూమికి బదులుగా ఆయన భార్య బి.ఎం. పార్వతి పేరు మీద ఉన్న 14 ప్లాట్లకు పరిహారం ఇప్పించేందుకు సిద్ధరామయ్య తన రాజకీయ ప్రభావాన్ని ఉపయోగించారని ఆరోపించారు.ఈ భూమిని తొలుత రూ.3,24,700కు ముడా స్వాధీనం చేసుకుంది. 14 ప్లాట్ల విస్తీర్ణంలో పరిహారం రూ. 56 కోట్ల విలువ. బి.ఎం. పార్వతి, ముడా మాజీ కమిషనర్ డి.బి. నటేష్ కీలక పాత్ర పోషించారు. విచారణ సమయంలో ః.ఓ. పార్వతికి కేటాయించిన 14 ప్లాట్లు కాకుండా ముడా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు పరిహారంగా పెద్దఎత్తున ప్లాట్లను అక్రమంగా కట్టబెట్టినట్లు వెల్లడైంది. ఈ ప్లాట్లను భారీ లాభంతో విక్రయించి లెక్కలేనన్ని డబ్బు సంపాదించారు. ఈ విధంగా సంపాదించిన లాభాలు చట్టవిరుద్ధంగా బదిలీ చేయడం జరిగిందని కేసు నమోదైంది. చట్టబద్ధమైన మూలాల నుండి పొందినట్లు చూపారు.బినామీలు, ప్రభావవంతమైన వ్యక్తుల నకిలీ వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేరిట ప్లాట్లు కేటాయించినట్లు వెల్లడైంది. అప్పటి ముడా చైర్మన్, ముడా కమిషనర్‌కు స్థిరాస్తులు, నగదు రూపంలో

ముడా ప్లాట్లు తదితరాల రూపంలో అక్రమంగా చెల్లింపులు చేసినట్లు ఆధారాలను ఈడీ స్వాధీనం చేసుకుంది. అలా పొందిన అక్రమ పారితోషికం మరింత అక్రమంగా బదిలీ చేయడం జరిగింది. ఇది చట్టబద్ధమైన మూలాల నుండి పొందినట్లు చూపారు. ముడా మాజీ కమిషనర్ జి.టి. దినేష్ కుమార్ బంధువుల పేరిట ఆస్తులు, విలాసవంతమైన వాహనాలు తదితరాలను కొనుగోలు చేసేందుకు సహకార సంఘం ద్వారా నిధులు బదిలీ చేసినట్లు తెలిసింది.ముడా కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ. 300 కోట్లు. 142 విలువైన ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేశారు. తన పోరాటానికి మరో విజయం దక్కింది అంటూ స్నేహమయికృష్ణ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లో ఓ పోస్ట్‌ను పంచుకున్నారు.